జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

నిజామాబాద్ | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 134 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# గుండె నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు




**108కు వెంటనే కాల్ చేయాలి**

**అత్యవసర సమయంలో 108 సేవలే ప్రాణ రక్షణకు తొలి అడుగు**

**నెలకు సగటున 1,892 ఛాతినొప్పి కేసులు.. రోజుకు 62 కేసులు**

**31--60 ఏళ్ల వయసువారిలోనే దాదాపు 60 శాతం కేసులు**

**ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన**




**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

గుండె సంబంధిత సమస్యలు ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ఒకప్పుడు గుండె జబ్బులు అంటే ప్రధానంగా వృద్ధుల్లోనే కనిపించే వ్యాధులుగా భావించేవారు. అయితే మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యల కారణంగా మధ్య వయస్కుల్లో, యువతలోనూ గుండె సంబంధిత సమస్యలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఛాతినొప్పి లేదా గుండెపోటు అనుమానం కలిగించే లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా 108 అత్యవసర సేవలకు ఫోన్ చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం, గుండె ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించేలా చేయడం, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సహాయం పొందేలా ప్రజలను చైతన్యపరచడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం. ప్రపంచవ్యాప్తంగా హృదయ సంబంధిత వ్యాధుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సకాలంలో వైద్య సహాయం పొందడంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

**గుండె అత్యవసర పరిస్థితుల్లో 108 కీలకం**

తెలంగాణలో 108 అత్యవసర వైద్య సేవలు గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ అందుబాటులో ఉండే ఈ సేవల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు వీలైనంత త్వరగా స్పందించి అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందిస్తూ సమీపంలోని ఆసుపత్రికి తరలించే చర్యలు చేపడుతున్నారు.

అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం 108 అత్యవసర సేవలకు స్పందించిన మొత్తం 8,08,755 కేసుల్లో 22,699 కేసులు గుండె సంబంధిత సమస్యలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. ఛాతినొప్పికి సంబంధించిన కేసులు నెలకు సగటున 1,892 చొప్పున నమోదవుతున్నాయి. అంటే రోజుకు సుమారు 62 ఛాతినొప్పి కేసులకు 108 సేవలు స్పందిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ సంఖ్య గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తోంది.

ఛాతిలో అకస్మాత్తుగా నొప్పి లేదా బిగుతుగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, విపరీతంగా చెమటలు పట్టడం, తల తిరగడం, అసాధారణమైన నీరసం వంటి లక్షణాలు కనిపించినప్పుడు సాధారణ సమస్యగా భావించి ఇంట్లోనే ఉండిపోకుండా వెంటనే వైద్య సహాయం పొందాలని సూచిస్తున్నారు. గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో సమయం ఎంతో కీలకం కావడంతో ప్రతి - మిగతా 2లో

## మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడిలో ఉద్రిక్తత

**కార్పొరేషన్ ఎదుట బీజేపీ కార్పొరేటర్లతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ బైటయింపు**

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. నిజామాబాద్ బల్దియా అవినీతికి కేరాఫ్ గా మారిందని సోమవారం నగరంలోని ధర్నా చౌక్ లో బీజేపీ బల్దియా పోరు ఉద్యమం చేపట్టింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ను ముట్టడించారు. పోలీసులు బీజేపీ నాయకులను కార్పొరేషన్లను రానివ్వకుండా భారీకేడ్లను పెట్టినా వాటిని తోసివేసి కార్పొరేషన్ కార్యాలయంలోకి దూసుకెళ్లారు. దీంతో పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కు డివిజన్ లలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించి ఖర్చు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అంతకుముందు ధర్నాచౌక్ లో ఏర్పాటు చేసిన వేదికలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఒక ఎమ్మెల్యే గా ఉండి కూడా - మిగతా 2లో





## బీజేపీ తొత్తుగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వ్యవహరిస్తుంది

**సీఈసీ దిష్టిబొమ్మ దహనం**

**సీఈసీపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)**

ఎలక్షన్ కమిషన్ లో కమిషనర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా సర్ పేరిట ఓట్ల తొలగింపు చేపట్టిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పీసీసీ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆందోళన నిర్వహించింది. జిల్లా, సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ భవన్ నుంచి గాంధీచౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీచౌక్ లో సీఈసీ చీఫ్ దిష్టిబొమ్మను - మిగతా 2లో

## టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

**ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు.. అత్యవసర ప్రయాణాలకు తప్పని అవస్థలు**


**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )**

ఇందల్వాయి: మండల కేంద్రంలోని చంద్రాయన్‌పల్లి సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద సరైన సదుపాయాలు - మిగతా 2లో



# రైతు నష్టాన్ని అడ్డుకున్నాం లాభాల జోషులో సొసైటీని నిలబెట్టాం

రూ. 4.20 కోట్లకు చేర్చిన కొత్తపల్లి సొసైటీ
71వ మహాజనసభలో లెక్కలకు ఆమోదం
రైతుల సేవే లక్ష్యమన్న అధ్యక్షుడు సునీల్ కుమార్.



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28** కోటగిరి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆర్థికంగా బలోపేతమై రూ4.20 కోట్ల నిల్వలతో లాభాల బాటలో కొనసాగుతుందని సంఘం అధ్యక్షుడు వెనిగళ్ళ సునీల్ కుమార్ తెలిపారు. సంఘం 71వ మహాజన సభ సోమవారం నిర్వహించగా, 2025-26 వార్షిక పరిపాలన నివేదిక, జమ ఖర్చుల లెక్కలు, ఆడిట్ నివేదికను సభ్యులు పరిశీలించి ఆమోదించారు. గత మహాజన సభ తీర్మానాలను కూడా సభ ధ్రువీకరించింది.

**బ్యాంకులే ముందుకు వచ్చాయి**

సంఘంలో ప్రస్తుతం రూ 2.40 కోట్ల ఫిక్స్ డ్ డిపాజిట్లు మొత్తం రూ4,20,27,972 నిలువలు ఉన్నాయని సునీల్ కుమార్ వెల్లడించారు. సంఘం ఆర్థిక క్రమశిక్షణ, లాభదాయక పనితీరును గుర్తించి బ్యాంకులు సైతం రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయని చెప్పారు.

**రైతులకు అండగా నిలిచాం**

సంఘం పరిధిలోని రైతులకు ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా అందించడంతోపాటు వారు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే బాధ్యతను సమర్థంగా నిర్వహించామని తెలిపారు. తడిసిపోయి రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం జరగకుండా మిల్లర్లతో చర్చించి కొనుగోలు చేయించినట్లు చెప్పారు. ఈ విషయంలో సహకరించిన రైస్ మిల్ యజమానులకు సభా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

**రైస్ మిల్ అభివృద్ధి పై ఆవేదన**

కొత్తపల్లిలోని సంఘానికి చెందిన రైస్ మిల్ సామర్థ్యాన్ని రెండు టన్నుల నుంచి ఐదు టన్నులకు పెంచగలిగా మని, అయితే ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోవడం తనకు బాధగా ఉందని అన్నారు.

**నాపై దుష్ప్రచారాన్ని పనితీరుతో తిప్పికొట్టా**

తనపై రాజకీయంగా ఫిర్యాదులు, దుష్ప్రచారము జరిగినప్పటికీ వెనుకడుగు వేయకుండా నిజాయితీతో పని చేశానని సునీల్ కుమార్ పేర్కొన్నారు. గతంలో విమర్శించిన వారే నేడు సంఘం పురోగతిని ప్రశ్నిస్తున్నారని అన్నారు. రానున్న పాలకవర్గం ఈ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

**11 గ్రామాల ప్రతినిధులు హాజరు**

కొత్తపల్లి, దేవుని గుట్ట తండా, ఏక్లాస్ పూర్, ఏక్లా పూర్ క్యాంప్, రాంపూర్, సుధలం తండా, అద్కస్ పల్లి, బసవపూర్, లింగాపూర్, పి ఎస్ ఆర్ కాలనీ, గ్రామ సర్పంచులు కార్యవర్గ సభ్యులు, ఇంచార్జ్ కార్యదర్శి జశ్వాల్ కమలేష్, ఆయా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు రూ.7 లక్షల విలువైన సామగ్రి విరాళం

ముచ్కూర్, ఏర్గట్ల, పచ్చలనడ్కూడ పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ సామగ్రి..
భీంగల్ కస్తూరిబా పాఠశాలకు 35 డ్యూయల్ డెస్కులు



**ప్రజాజ్యోతి,వేల్పూర్:** బాల్కొండ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి రూ.7 లక్షల విలువైన విద్యా సామగ్రిని విరాళంగా అందించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సౌజన్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. వేల్పూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముచ్కూర్, ఏర్గట్ల, పచ్చలనడ్కూడ గ్రామాల్లోని హైస్కూళ్లకు ఒక్కొక్క పాఠశాలకు రూ.1.80 లక్షల విలువైన సైన్స్ ల్యాబ్ సామగ్రిని అందజేశారు. విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందించడంతో పాటు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ల్యాబ్ సామగ్రి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే భీంగల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు రూ.1,46,650 విలువైన 35 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు దయానంద్‌రెడ్డి సహకారం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యా రంగానికి అందిస్తున్న సహకారం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చోట భవిష్యత్తులోనూ తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడిలో ఉద్రిక్తత

**కార్పొరేషన్ ఎదుట బీజేపీ కార్పొరేటర్లతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ బైటయింపు**

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది.నిజామాబాద్ బల్దియా అవినీతికి కేరాఫ్ గా మారిందని సోమవారం నగరంలోని ధర్నా చౌక్ లో బీజేపీ బల్దియా పోరు ఉద్యమం చేపట్టింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ను ముట్టడించారు. పోలీసులు బీజేపీ నాయకులను కార్పొరేషన్లను రానివ్వకుండా భారీకేడ్లను పెట్టినా వాటిని తోసివేసి కార్పొరేషన్ కార్యాలయంలోకి దూసుకెళ్లారు. దీంతో పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కు డివిజన్ లలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించి ఖర్చు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. అంతకుముందు ధర్నాచౌక్ లో ఏర్పాటు చేసిన వేదికలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఒక ఎమ్మెల్యే గా ఉండి కూడా ధర్నా చేస్తున్నానంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కార్పొరేషన్లు 150 కోట్ల ఆదాయం, రూ.94 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్నా ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటున్నారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలించినా..మేయర్ వాళ్లే ఉన్నా అభివృద్ధి చేయలేకపోయిందని,ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ అభివృద్ధి కొరకు 200 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు విడుదల చేయలేరన్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా ఇక్కడి మేయర్ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. నిజామాబాద్ ప్రజలకు నిధులు కాగితాలపై కనిపించడం అవసరం లేదని, ఆ నిధులతో చేసిన రోడ్లు, డ్రైనేజీలు, వెలిగే దీపాలు కనిపించాలన్నారు. కమిషనర్ కు అనేకసార్లు కలిసి లేఖలు అందించినా స్పందించకపోవడం తగదన్నారు. బడ్జెట్ లో డివిజన్ల అభివృద్ధి కొరకు 35 కోట్లు కేటాయించినా..ఇప్పటి వరకు ఒక్క డివిజన్ కు కూడా రూపాయి కేటాయించలేదన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ... ఇందూరు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ కలిసి నిధులు తీసుకొస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని పథకాల్లో కేంద్రం వాటా ఉందన్నారు. మాధవ నగర్ వంతెనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఇందూరు అభివృద్ధి కొరకు గెలిచిన ఎమ్మెల్యేకు నిధులు ఇవ్వకుండా ఓడిన షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్ కు పెత్తనం ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఈ నిరసనలో బీజేపీ మోర్చాల అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దుంపాల జ్యోతి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు ప్రజావాణికి 36 ఫిర్యాదులు

**ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్**




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 ఫిర్యాదులు అందాయి. అర్జీలను స్వీకరించిన సీపీ వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకు నేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు.

## జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త




**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28** మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు లోలం నర్సయ్య అన్నారు న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు సత్య శోదక్ సమాజ్ 153 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు పూలే చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతు అంటరానితనం కుల నిర్మూలన వ్యవస్థ కోసం ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బి నర్సయ్య రెడ్డిపొతరెడ్డి దుర్గాన్న గంగుల కిష్ట తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సృజనాత్మకతకు అద్దం వ్యాసరచన పోటీలు



**ప్రజాజ్యోతి,వేల్పూర్, సెప్టెంబర్ 28:** వేల్పూర్ రెవెన్యూ శివారులోని కుండలిని జ్ఞాన యోగి, అవధూత బ్రహ్మ, స్పర్శజ్ఞాని గోవింద గిరి స్వామి శతజయంతోత్సవాలను పురస్కరించుకుని సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వేల్పూర్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన 33 మంది విద్యార్థులు గోవింద గిరి స్వామి దివ్య యోగాశ్రమంలో నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొన్నారు. తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో 'కృతజ్ఞత' అనే అంశంపై విద్యార్థులు వ్యాసాలు రాశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, గోవింద గిరి స్వామి శిష్యుడు రాఘవేంద్ర స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించడంలో వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చక్కటి వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.


కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయిరాం బాలరాజ్, గడ్డం మల్లేష్, కొండ అశోక్ గౌడ్, మహేందర్, సహాయకులు కంకణాల రాజేశ్వర్, తీగల రఘు, వేంపల్లి చంద్రశేఖర్ గౌడ్, కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ పిల్లమారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు మహేష్, శిరీష్, ప్రత్యూష, భారతి, ఆశ్రమ సేవకులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాజోతి, ముప్కాల్ సెప్టెంబర్ 28** ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన నేర భూమేశ్వర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ సభ్యురాలు నాయకుడు పద్మ--కిషన్ దంపతుల కుమారుడు నాయకుడు సంతోష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కట్ట మహేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెంటు గంగాధర్, శ్రీకాంత్ యాదవ్, సంజీవ్ థామస్, కట్ట గోపి, ఓజా ప్రకాష్, ముక్కపల్లి గోపి, ఓజా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్ మండలంలో ప్రజావాణికి ఐదు దరఖాస్తులు




**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 28** ముప్కాల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఐదు దరఖాస్తులు అందినట్లు నోడల్ అధికారి, ఎంపీడీఓ తెలిపారు. అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించి ఒకటి, ఏఈ హౌసింగ్ విభాగానికి సంబంధించి ఒకటి, ఎంపీఓ పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి మూడు దరఖాస్తులు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడిలో ఉద్రిక్తత

-మొదటిపేజీ తరువాయి



ధర్నా చేస్తున్నానంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కార్పొరేషన్లు 150 కోట్ల ఆదాయం, రూ.94 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్నా ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటున్నారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలించినా..మేయర్ వాళ్లే ఉన్నా అభివృద్ధి చేయలేకపోయిందని,ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ అభివృద్ధి కొరకు 200 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు విడుదల చేయలేరన్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా ఇక్కడి మేయర్ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. నిజామాబాద్ ప్రజలకు నిధులు కాగితాలపై కనిపించడం అవసరం లేదని, ఆ నిధులతో చేసిన రోడ్లు, డ్రైనేజీలు, వెలిగే దీపాలు కనిపించాలన్నారు. కమిషనర్ కు అనేకసార్లు కలిసి లేఖలు అందించినా స్పందించకపోవడం తగదన్నారు. బడ్జెట్ లో డివిజన్ల అభివృద్ధి కొరకు 35 కోట్లు కేటాయించినా..ఇప్పటి వరకు ఒక్క డివిజన్ కు కూడా రూపాయి కేటాయించలేదన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ... ఇందూరు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ కలిసి నిధులు తీసుకొస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని పథకాల్లో కేంద్రం వాటా ఉందన్నారు. మాధవ నగర్ వంతెనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. ఇందూరు అభివృద్ధి కొరకు గెలిచిన ఎమ్మెల్యేకు నిధులు ఇవ్వకుండా ఓడిన షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్ కు పెత్తనం ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఈ నిరసనలో బీజేపీ మోర్చాల అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దుంపాల జ్యోతి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెరికా ఆంక్షలకు తలొగ్గి ప్రజలపై భారం మోపుతున్న మోడీ ప్రభుత్వం





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పాలస్తీనా క్యూబా ప్రజల సార్వభౌమత్వ పోరాటాలకు సంఘీభావంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్ జయంతి సభను జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ దృష్టిలో భారతదేశ విముక్తి అనేది మానవ విముక్తికోసం సాగుతున్న విస్తృత పోరాటంలో ఒక భాగంగా చూడాలన్నారు. పాలస్తీనా ప్రజల పోరాటం హక్కులు,?స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికారం కోసం జరుగుతున్నదన్నారు. క్యూబా తన సార్వభౌమత్వాన్ని స్వతంత్ర రాజకీయ మార్గాన్ని కాపాడుకోవడానికి పోరాటం చేస్తుందన్నారు. ఈ రెండు పోరాటాలకు భారత్ ప్రజలు సంఘీభావం తెలపడం అవసరమన్నారు. భగత్ సింగ్ అంతర్జాతీయ వాదంతో కూడిన జాతీయవాది అని అన్నారు. జాతీయవాదమని చెప్పుకుంటున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిడికి తలొగ్గి వారితో వాణిజ్య ఒప్పందం చేసుకుందన్నారు. మన వ్యవసాయ రంగానికి ఉరితాళ్లు బిగిస్తున్నదన్నారు. రష్యా ఆయిల్ కొనవద్దని అమెరికా ఆంక్షలకు మోడీ ప్రభుత్వం తలొగ్గిందన్నారు. తద్వారా మన ఆయిల్ ఖర్చు పెరిగి??ప్రజలపై భారం పెరిగిందన్నారు. పాలస్తీనా, ఇరాన్, క్యూబాలపై అమెరికా ఆంక్షలు, దాడులను మోడీ ప్రభుత్వం ఖండించకపోవడం ఇజ్రాయిల్ని పొగడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట స్ఫూర్తితో పాలస్తీనా క్యూబా??ఇరాన్ లకు సంఘీభావం తెలపాలన్నారు. సభ అనంతరం ప్లకార్డులతో ధర్నా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్ జిల్లా నాయకులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, కే.గంగాధర్, కే.గణేష్, వి.గోదావరి, ఎం.నారాయణ,ఎం.సాయిబాబా లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు బి.మల్లేష్, డి.కిషన్, బి.మురళి, కే.సంధ్యారాణి, సాయరెడ్డి, బీక్ సింగ్, అనిల్, నసీర్, సృజన్, భాస్కర స్వామి, ఒడ్డెన్న, నాగమణి, చరణ్, రమేష్, మానస తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ ప్రజావాణిలో 2 ఫిర్యాదులు : ఎంపీడీవో రఫీ అహ్మద్



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజల నుంచి 2 ఫిర్యాదులు పంచాయతీరాజ్ శాఖ 1 అటవీ శాఖ 1 అందినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్రావు అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు

## సామాజిక చిత్రపటంతో ప్రజలకు అవగాహన

**వీబీజీ రామ్‌జీ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై అవగాహన**



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 28** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఇందల్వాయి తండా గ్రామపంచాయతీ పరిధిలో వీబీజీ రామ్‌జీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక చిత్రపటం రూపొందించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ సుదర్శన్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుదర్శన్ నాయక్ మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సామాజిక చిత్రపటం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. సామాజిక చిత్రపటం ద్వారా గ్రామంలోని మౌలిక వసతులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సదుపాయాలను చిత్రరూపంలో వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను ప్రజలతో చర్చించి ప్రణాళిక రూపొందించడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు




-మొదటిపేజీ తరువాయి
లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టోల్ ప్లాజా పరిసరాల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ సంబంధిత యాజమాన్యం, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైవే-44పై అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణించే వాహనాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సరైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వాహనదారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. టోల్ ప్లాజా నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు వాపోతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి టోల్ ప్లాజా పరిసరాలను పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అత్యవసర ప్రయాణాలకు ఆటంకాలు లేకుండా రహదారిపై సరైన సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## గంగారం తండాలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**ప్రజలకు మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: సర్పంచ్ సంగీత దిలీప్**



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 28** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశానుసారం ఈ చెక్కులను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గూగుల్ గోపికి రూ. 45,000, రాథోడ్ అర్చనకు రూ. 60,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ సంగీత దిలీప్ అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధూమతో పాటు గ్రామపంచాయతీ ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## మాదక ద్రవ్యల నిర్ములనకై అవగాహన సదస్సు.



**రెంజల్, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గంగాధర్ మాట్లాడుతూ బాలికల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే షీ టీం అందుబాటులో ఉంటుందని షీ టీంకు సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మగపిల్లలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని అలాగే డ్రగ్స్,గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని ఒకవేళ గంజాయి లాంటి మాదక ద్రవ్యలను సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మరియు తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యల నిర్ములనకై అవగాహనా కల్పించినటువంటి ఎస్సై గంగాధర్ కు మరియు షీ టీం ఆశన్న కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ టీ యూ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్,ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, రాధా,వెంకట లక్ష్మి, కృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ను రద్దు చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలి

**చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :** ఎస్ఐఆర్ ను రద్దు చేసి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని మాజీ తొలి మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)జ్ఞానేశ్ కుమార్ తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ నాయకత్వంలో సోమవారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ చౌక్ నుండి ప్రారంభమై బస్టాండ్ వరకు సాగింది. ముందుగా ధర్మపురి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ డి.సంజయ్ గా ఉన్న పేరును ధర్మపురి సంజయ్ గా రాసినందుకు తొలి మేయర్ అయిన తనకే నోటీసులు పంపించారని గుర్తు చేశారు. మాలాంటి వారికి నోటీసులు ఇస్తున్నారంటే మిగతా వాళ్ళ పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ఓట్లు కొల్లగొట్టడమే ఏజెండాగా పని చేస్తుందన్నారు. వారికి నచ్చిన వారిని మాత్రమే ఓట్లు వచ్చేలా మిగితా వారి ఓట్లు గల్లంత్లు ఎలా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓటు హక్కు కల్పించాం. ఎస్ఐఆర్ ను రద్దు చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈవీఎం తొలగించి పాత పద్ధతి ప్రకారం ఓటింగ్ జరిపించాలన్నారు. బీజేపీ చేసిన కుట్రను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల కమిషనర్ గా ఉంటూ బిజెపి తొత్తుగా మారిన జ్ఞానేష్ కుమార్ ను రాజీనామా చేయాలని, చేసే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ శాంతియుత ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ తొత్తుగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వ్యవహరిస్తుంది

-మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు ఉన్న ఓటు హక్కును హరించే హక్కు సీఈసీకి ఎక్కడిదని ప్రశ్నించారు. కేవలం బీజేపీ తొత్తుగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్లు ఓటు చోరి కారణంగానే రాష్ట్రాలలో ఫలితాలు తారుమారయ్యాయన్నారు. లక్షల ఓట్లను తొలగించి ప్రత్యక్షంగా బీజేపీకి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ పని చేస్తుందని ఆరోపించారు. సీఈసీ తీరుపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో చట్టసభల్లో అభిశంసించి ఆయన పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు రామకృష్ణలు మాట్లాడుతూ ఓటు చోరి వ్యవహారంలో ఎలక్షన్ చీఫ్ కమిషనర్ ను బాధ్యులుగా చేసి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాలరాసేందుకు బీజేపీ ఏజంట్ గా పని చేస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, గీతా పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, కౌడపు శరత్, తారాచంద్ నాయక్, డా.కవితారెడ్డి, అపర్ణ, రేవతి, రాంభూపాల్, కైసర్, భక్తవత్సలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో ఇందల్వాయి విద్యార్థుల ప్రతిభ

విజేతలకు అభినందనలు తెలిపిన గ్రామ సర్పంచ్




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 28** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన విద్యార్థులు సిర్నాపల్లిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచారు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక విజయాలు సాధించిన గ్రామంగా ఇందల్వాయి నిలిచిందని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచి గ్రామానికి మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు, కోచ్‌లు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధానోపాధ్యాయులు పి.డి. రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ వీడీసీ సభ్యులు, కోచ్‌లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ ఆకాంక్షించారు. గ్రామంలోని యువత, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.

# బోధన్ పట్టణంలోని రవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడి.





**ప్రజా జ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 28..** బోధన్ పట్టణంలోని రవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు ఇది ప్రజల ప్రభుత్వం దృశ్యాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాద్నగర్ చెక్కులను పంపిణీ చాలా ఘ నంగా జరిగింది

ఈ కార్యక్రమం టిపిసిసి ప్రెసిడెంట్ గంగ శంకర్ బోధన్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో జరిగింది పేద కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎప్పుడు మీకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా సూ దర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఆర్డీవో ఎం విజయ కుమారి మున్సిపల్ చైర్మన్ పద్మశారత్ రెడ్డి కమిషనర్ కృష్ణ జాదవ్ ఎమ్మార్వో విటల్ భోజన ఏసిపి శ్రీనివాస్ బోధన్ టౌన్ సిఐ వెంకటనారాయణ రూరల్ సిఐ విజయబాబు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రాథమిక విశాల సహకార సంఘం 72వ వార్షిక మహాసభ.



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28** పోతంగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 72వ వార్షిక మహాసభ సోమవారం రైస్ మిల్ ఆవరణలో నిర్వహించినారు సంఘం అధ్యక్షుడు ఎండి రియాజోద్దీన్ అధ్యక్షా జరిగిన సభలో 2025 -26 ఆర్థిక సంవత్సరం లెక్కలు, ఆదాయం, రుణాలు, పొదుపులు, వ్యాపార కార్యకలాపాలతో పాటు 2026-27 అంచనా బడ్జెట్ పై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరంలో సంఘం రూ87.27 లక్షల నికర లాభం అర్జించింధని తెలిపారు. సంఘంలో 3214 మంది సభ్యులు ఉండగా,రూ90 లక్షల పొదుపు నిధులు ఉన్నట్లు నివేదికలో వెల్లడించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని, రైతులు పండించిన వరి సోయాబీన్ శెనగ,సన్ ఫ్లవ ర్, పంటలను సంఘం ద్వారా సేకరించినట్లు వివరించారు. రైతులు తీసుకున్న రుణాలను గడువులోపు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని ఎండి రియాజోద్దీన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. శివాజీ, సహకార సంఘం సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలోని ఆటోనగర్ కాలనీకి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారునికి శ్రీకాంత్ కి ప్రొసీడింగ్

కాఫీ అందజేసిన కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 28.** బోధన్ పట్టణంలోని ఆటోనగర్ కాలనీలో పేద కుటుంబానికి చెందినశ్రీకాంత్ అనే లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు శాంక్షన్ అయింది అతనికి ఒకటో వాడు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాఫీ ఇవ్వడం జరిగింది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని పేద ప్రజల కల నెరవేర్చడంలో ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని నిరుపేదలకు ఇల్లు లేని వారికి ప్రభుత్వం ఇల్లు కట్టుకునే అవకాశం కల్పిస్తుందని గత ప్రభుత్వం పేదవారి గురించి పట్టించుకోకుండా ఎవరికి డబుల్ బెడ్ రూములు శాంక్షన్ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆయన మాటల్లో చెప్పారు ప్రజలకు ఎప్పుడు సేవ చేసే ప్రభుత్వమని లక్ష్మీ రామ్మూర్తి అన్నారు

# చెట్ల నరికివేతకు చెక్...వరుసగా జైలుకు ఎఫ్ ఆర్ ఓ రమేష్





**గాంధారి, సెప్టెంబరు 28 (ప్రజాజ్యోతి )** అక్రమంగా టేకు చెట్లను నరికివేసి, భూమిని సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన ఇద్దరికి న్యాయస్థానం 14 రోజుల జైలు శిక్ష విధించినట్లు గాంధారి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ తెలిపారు. సోమవారం నాగ్లూర్ (ఎస్) బీట్ పరిధిలో అటవీశాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. చద్మల్ తండాకు చెందిన రాయిదాస్ హరిదాస్ అక్రమంగా టేకు చెట్లను నరికినట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. ఇదే నాగ్లూర్ సౌత్ బీట్ పరిధిలో చెట్లను నరికి భూమిని సాగు చేసేందుకు ప్రయత్నించిన విస్లావత్ సుదాంపై కూడా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇద్దరినీ ఎల్లారెడ్డి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా 14 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అనంతరం వారిని నిజామాబాద్ జైలుకు తరలించినట్లు ఎఫ్ఆర్ఓ రమేష్ వెల్లడించారు. అటవీ సంపదను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీఖాన్, బీట్ ఆఫీసర్ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

# బస్సు కోసం తండాల ఎదురుచూపులు

**80 మంది విద్యార్థుల అవస్థలు.. అధికారులకు మూడు సార్లు విన్నవించినా ఫలితం శూన్యం**

**ప్రత్యామ్నాయం లేకపోతే ధర్నా తప్పదు.. తిప్పారం తండా ప్రజల హెచ్చరిక**



**గాంధారి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి )** బస్సు సౌకర్యం లేక తిప్పారం తండా, పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యం రవాణా సదుపాయం కోసం రోడ్డుపై వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధారి నుంచి సోమారం తండా, కొత్తబాధి తండా మీదుగా పెద్దగుజ్జుల్, పిస్కిల్‌గుట్ట తండా వరకు సుమారు 13 గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేక దాదాపు 80 మంది విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గత రెండు నెలల్లో ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే మూడు సార్లు వినతిపత్రాలు అందజేసినట్లు తిప్పారం తండా మాజీ సర్పంచ్ బిషన్ నాయక్, బిచ్చం నాయక్, మంజ పెంటయ్య, రమేష్ తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ శంకరయ్యను కలిసి సమస్యను వివరించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తిప్పారం తండా, పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మండల కేంద్రంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. బస్సు సౌకర్యం కల్పించే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజావాణికి మూడు ఫిర్యాదులు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28:(ప్రజా జ్యోతి )**సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మూడు ఫిర్యాదులు అందయని ఆర్డీఓ ప్రభాకర్ అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 03 ఫిర్యాదుల దరఖాస్తులు స్వీకరించబడ్డాయని వాటిలో నీటి పారుదల శాఖకు సంబంధించినవి 01, సివిల్ సప్లయ్ శాఖకు సంబంధించినవి 01, మున్సిపల్ శాఖకు సంబంధించినవి 01 దరఖాస్తులు ఉన్నాయన్నారు. స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆర్డీఓ ప్రభాకర్ ఆదేశించారు.

# లాభాల బాటలో సహకార సంఘం అధ్యక్షునికి ఘన సన్మానం



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28 కోటగిరి** కోటగిరి మండల కేంద్రంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సోమవారం నిర్వహించిన 71 వ మహాజనసభ రైతుల అభినందనల నడుమ ఘనంగా జరిగింది. సంఘాన్ని రూ. 4 కోట్ల 20 లక్షల మిగులుతో లాభాల బాటలో నడిపించిన అధ్యక్షుడు వెనిగళ్ళ సునీల్ కుమార్ ను సంఘ పరిధిలోని 11 గ్రామాల రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించినారు. కోటగిరి, పోతంగల్ ప్రాంతంలోని ఇతర సహకార సంఘాలతో పోలిస్తే అత్యధిక మిగులు సాధించి సంఘాన్ని ఆదర్శంగా నిలిపినందుకు రైతులు సభ వేదికపై సునీల్ కుమార్ కు ప్రత్యేకంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగళ్ళ సునీల్ కుమార్ మాట్లాడుతూ, తాను చేసిన పనితనాన్ని గుర్తించి రైతులు సన్మానించడం జీవితంలో మరువలేని గౌరవమని అన్నారు. నీతి, నిజాయితీతో పని చేసినందుకు తగిన ప్రతిఫలం దక్కిందనే ఆనందంతో కళ్ళల్లో నీళ్లు వస్తున్నాయని భావోద్వేకానికి లోనయ్యారు. సంఘాన్ని లాభాల బాటలో నిలబెట్టడం తనకు సంతృప్తిని ఇచ్చిందని, ఇకపై బాధ్యతలు చేపట్టే కొత్త పాలకవర్గాలు దీనిని మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఎన్నికైన సర్పంచుల్లో ఎక్కువమంది చదువుకున్న యువకులే ఉండడం సంతోషకరమని, వారు ప్రతి రూపాయికి లెక్కలు అడుగుతూ పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తారని నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పాల గంగారం వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, సహకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంసాన్‌పల్లి ప్లాంటేషన్‌లో మొక్కల పరిశీలన

**మొక్కలకు అవసరమైన నీటి సదుపాయం కల్పించాలని అధికారులకు సూచన**




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 28** ఇందల్వాయి: మండల కేంద్రంలోని అంసాన్‌పల్లి ప్లాంటేషన్‌ను ఫారెస్ట్ అధికారి రవి మోహన్ బట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్‌లోని మొక్కల పరిస్థితిని పరిశీలించి, వాటికి అవసరమైన నీరు అందుతుందా లేదా అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట నీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సెక్షన్ అధికారులు, బీట్ అధికారులకు సూచించారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ అవి ఆరోగ్యంగా పెరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి రవి మోహన్ బట్ మాట్లాడుతూ ప్లాంటేషన్‌ల ద్వారా పచ్చదనం పెంపొందడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మొక్కలు పెద్దవిగా పెరిగితే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణపరంగా అనేక ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్లాంటేషన్‌లోని మొక్కల సంరక్షణకు అటవీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.

# బోధన్ పట్టణంలో శ క్కర్ నగర్ లో ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి చెక్కులుపంపిణీ..







**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 28..** బోధన్ పట్టణంలోని శకర్ నగర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు చూసిన రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమనికి గోదారి మున్సిపల్ చైర్మన్ పద్మాచరత్ రెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు కలలను చెక్కులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం బోధన్ టౌన్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాము గారు తో పద్మావతి శరత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది బోధన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు లక్ష్మీ రామ్మూర్తి ఆదినారాయణ మరియు మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ బోధన్ ఏసీపి.శ్రీనివాస్ టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయన రూరల్ ఎస్హెచ్ఓ విజయబాబు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మాజీ పట్టణ అధ్యక్షుడు పాషా. పట్టణ అధ్యక్షుడు దాము డెలికేట్ గంగ శంకర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వసంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్యాసంపల్లికి మూడు ట్రిప్పుల బస్సు నడపాలి

**విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ధర్నా**

**ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామానికి రోజుకు మూడు ట్రిప్పుల బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. గ్రామానికి సరైన ప్రజా రవాణా సౌకర్యం లేకపోవడంతో ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించి గ్రామానికి క్రమం తప్పకుండా బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు. క్యాసంపల్లి గ్రామం నుంచి ప్రతిరోజూ అనేక మంది విద్యార్థులు కామారెడ్డి పట్టణానికి పాఠశాలలు, కళాశాలలకు విద్యాభ్యాసం కోసం వెళ్తుంటారని గ్రామస్తులు తెలిపారు. అయితే గ్రామానికి సరిపడా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు సమయానికి విద్యాసంస్థలకు చేరుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బస్సుల కోసం విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, ఒక్కోసారి బస్సు సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు.

**మూడు వేళల్లో బస్సు సౌకర్యం అవసరం**

గ్రామానికి ప్రత్యేకంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు ట్రిప్పుల బస్సు నడపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఉదయం విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో ఒక ట్రిప్పు, మధ్యాహ్నం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరో ట్రిప్పు, సాయంత్రం విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు తిరిగి గ్రామానికి చేరుకునే సమయంలో మరో ట్రిప్పు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తమ చదువుల కోసం ప్రతిరోజూ రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు తెలిపారు. ముఖ్యంగా ఉదయం సమయాల్లో బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు ఆలస్యంగా చేరుకునే పరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. సాయంత్రం వేళల్లో కూడా గ్రామానికి తిరిగి రావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలి**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ కోరారు. గ్రామంలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా రవాణా సౌకర్యాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బస్సు సౌకర్యం అనేది గ్రామ ప్రజలకు ఎంతో ముఖ్యమైనదని, ముఖ్యంగా విద్యార్థులకు నిత్యావసరంగా మారిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ క్యాసంపల్లి గ్రామ ప్రజలు చాలాకాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గ్రామం నుంచి కామారెడ్డి పట్టణానికి విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ అనేక మంది ప్రయాణిస్తుంటారని చెప్పారు. అందువల్ల గ్రామానికి క్రమం తప్పకుండా బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**అధికారులకు వినతిపత్రాలు**

ధర్నా అనంతరం గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి కామారెడ్డి ఎంపీడీవో హేబ్సిబ రాణికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కామారెడ్డి బస్ డిపో ఇన్‌చార్జి అధికారికి కూడా వినతిపత్రం సమర్పించి తమ సమస్యను వివరించారు. క్యాసంపల్లి గ్రామానికి రోజుకు కనీసం మూడు ట్రిప్పుల బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులకు అనుకూలంగా బస్సు సమయాలను నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.

**సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం**

గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం వల్ల విద్యార్థులతో పాటు గ్రామంలోని వృద్ధులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు, ఇతర గ్రామ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ప్రజా రవాణా సౌకర్యం మెరుగుపడితే గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. అధికారులు తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి త్వరగా బస్సు సర్వీసులను ప్రారంభించాలని గ్రామస్తులు కోరారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోకపోతే గ్రామ ప్రజలతో కలిసి మరింత పెద్ద స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది నెలలుగా మురుగు నీటితో సహవాసం





**-- దోమల బెడదతో అనారోగ్యం**

**-- జిల్లా అధికారులను ఆశ్రయించిన గ్రామస్తుడు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** తొమ్మిది నెలలుగా ఇంటి ముందు మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు, సుందెలుకల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ముదం నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం గ్రామపంచాయతీ అధికారులు, సర్పంచ్‌కు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇంటి ముందు మురుగునీరు నిలిచి ఉండటంతో దోమలు, సుందెలుకలు పెరిగిపోయాయని, వాటి బెడదతో ఆరోగ్యం దెబ్బతింటోందని నర్సింలు తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గతంలో సర్పంచ్‌ను కోరినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజావాణికి వెళ్లిన విషయాన్ని సర్పంచ్‌కు చెప్పగా, "ప్రజావాణికి వెళ్లిన దగ్గరికే వెళ్లండి" అంటూ చెప్తున్నారని నర్సింలు పేర్కొన్నారు. తన ఇంటి ముందు ఓ వ్యక్తి ఇంటి నుంచి మురుగునీరు దాటి వెళ్లేందుకు రోడ్డుపై ఇటుకలతో కట్ట నిర్మించి, దానిపై పైపు వేసి సిమెంట్ పోశారని తెలిపారు. దీంతో అక్కడ అడ్డుకట్ట ఏర్పడి పై నుంచి వచ్చే వర్షపు నీరు సైతం ముందుకు వెళ్లకుండా నిలిచిపోతోందన్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ పాలక సిబ్బందికి తెలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తన సమస్యపై అధికారులు స్పందించి ఇంటి ముందు నిలిచిన మురుగునీటిని తొలగించడంతో పాటు భవిష్యత్తులో నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో మరోసారి దరఖాస్తు సమర్పించినట్లు నర్సింలు తెలిపారు.

## మూడో ఉపఎన్నిక తప్పదా...

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలలో తొలి వికెట్ కింద ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మీద అనర్హత వేటు పడింది. దీంతో దీని ఉప ఎన్నిక ఎప్పుడు ప్రకటిస్తారో అన్న ఉత్కంఠ నెలకొన్నది. నిబంధనల ప్రకారం ఖాళీ అయిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. ఈ లెక్కన 2027 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ఉప ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్పీకర్ ఖైరతాబాద్ సీటు ఖాళీ అయిందని ఎన్నికల సంఘానికి త్వరలో సమాచారం అందించనున్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తుందని తెలుస్తోంది! ఈ ఏడాది డిసెంబరులో గుజరాత్, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ ఎన్నికలతో పాటు, లేదా మిగతా రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఖైరతాబాద్ ఎన్నిక నిర్వహిస్తారని భావిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ విజయం సాధించారు. ఆ తర్వాత జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాడు. ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో ఖైరతాబాద్ ఉప ఎన్నిక రావడంతో ఎవరు గెలుస్తారు అన్న ఉత్కంఠ మొదలైంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధం అని అనర్హత వేటు పడిన దానం నాగేందర్ ప్రకటించారు. ఎన్నికలు నాకు కొత్త కాదు. ఖైరతాబాద్ నా కోట. ప్రజల మద్దతు ఉంది అని దానం అంటున్నారు. అనర్హత వేటు పడిన స్థానం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడేళ్ల తర్వాత వస్తున్న ఎన్నిక కాబట్టి బీఆర్ఎస్ ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 2028 ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని అంటున్న బీజేపీ కూడా దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఉప ఎన్నికల షెడ్యూల్ వెలువడితే తప్ప అభ్యర్థులు ఎవరు అన్నది తేలుతుంది.

## మేడారం జాతర తేదీల ఖరారు

**వరంగల్ :** వన దేవతలు మేడారం సమ్మక్క సారక్క భక్తులకు వడ్డెర పూజారుల సంఘం శుభవార్త అందిం చింది. మినీ మేడారం జాతర నిర్వహణ తేదీలు అధికారికంగా ఖరారయ్యా యి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క–సారలమ్మ మినీ జాతర ఫిబ్రవరి 17న ప్రారంభం కానుందని "మేడారంలోని పూజారుల (వడ్డెలు) సంఘం తెలిపింది. ప్రతినిధులు, నాయకులు మేడారం మినీ జాతర తేదీలను నిర్ణయించి అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు 4 రోజులపాటు జరగనున్న మినీ జాతర ఏర్పాట్లు, నిర్వహణ వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు లేఖ ద్వారా సమాచారాన్ని అందించారు.

మినీ జాతర తేదీలు (ఫిబ్రవరి 2027) ఖరారు

## అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జీవో నెం.455, 456, 747, 92 కింద ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మరోవైపు 22ఎ భూముల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. జీవో 118, 76కు అనుగుణంగా చర్యలు చేపట్టామని, మిగిలిన సమస్యలను కూడా వేగంగా పరిష్కరిస్తామని వెల్లడించింది.రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తులను పరిశీలించి, అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన విడుదల చేశారు. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. ఐుఒఅ పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. 2016లో జీవోలు జారీ చేసినప్పటికీ అప్పట్లో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం తాజాగా మెమో నెం.48062 జారీ చేసినట్లు వెల్లడించారు. జీవో నెం.455, 456, 747, 92 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అర్హత కలిగిన ప్రతి కేసును సంబంధిత నిబంధనలు, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో భూమికి సంబంధించిన పత్రాలు, గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అర్హులైన భూ యజమానులకు నిబంధనల ప్రకారం పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో భూములు 22ఎ నిషేధిత జాబితాలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీల మేరకు ఈ అంశాన్ని దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 22ఎ సమస్యలకు సంబంధించి మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జీవో నెం.118, జీవో నెం.76కు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. భూములు 22ఎ జాబితాలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన అనుమతులు కలిగిన కొన్ని ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులను తొలగించే చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అయితే 22ఎ జాబితాలో ఉన్న ప్రతి భూమికి ఒకే విధమైన పరిష్కారం వర్తించదు. భూమి స్వభావం, యాజమాన్య పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టపరమైన అర్హతలను పరిశీలించిన తర్వాతే సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ

# గుండె నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు..

-మొదటిపేజీ తరువాయి

నిమిషాన్ని వృథా చేయకుండా 108కు సమాచారం అందించడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.

**వృద్ధులకే పరిమితం కాని గుండె జబ్బులు**

గతంలో 60 ఏళ్లు పైబడిన వారిలోనే గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉంటాయని సాధారణంగా భావించేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. వయసుతో సంబంధం లేకుండా వివిధ వయసుల వారిలో గుండె సమస్యలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఉద్యోగ ఒత్తిడి, మారుతున్న జీవన విధానం, నిద్రలేమి, శారీరక వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి అంశాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. 2025 సంవత్సరానికి సంబంధించిన అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషిస్తే నమోదైన గుండె సంబంధిత కేసుల్లో దాదాపు 60 శాతం కేసులు 31 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న వారిలోనే కనిపించాయి. దీంతో మధ్య వయసులో ఉన్నవారు కూడా గుండె ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది. గుండె జబ్బులు వృద్ధులకు మాత్రమే వచ్చే వ్యాధి అనే భావన నుంచి బయటకు వచ్చి ప్రతి వయసులోనూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబంలో గుండె సంబంధిత వ్యాధుల చరిత్ర ఉన్నవారు, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

**పురుషుల్లో 53 శాతం.. మహిళల్లో 47 శాతం**

2025 సంవత్సరానికి గ్రీన్ హెల్త్ సర్వీసెస్ నుంచి సేకరించిన సమాచారాన్ని పరిశీలిస్తే పురుషుల్లో గుండె సంబంధిత కేసులు మహిళలతో పోలిస్తే కొంత ఎక్కువగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పురుషుల్లో 12,098 కేసులు అంటే 53 శాతం నమోదవగా, మహిళల్లో 10,607 కేసులు అంటే 47 శాతం నమోదయ్యాయి. పురుషులు, మహిళల మధ్య నమోదైన కేసుల వ్యత్యాసానికి ఒక్క కారణాన్ని మాత్రమే నిర్ధారించలేమని, జీవ సంబంధమైన అంశాలతో పాటు జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, మద్యం వినియోగం వంటి పలు అంశాలు ప్రభావం చూపే అవకాశం ఉందని సమాచారం సూచిస్తోంది.

ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి అంతర్లీన ఆరోగ్య పరిస్థితులను నిర్లక్ష్యం చేయడం గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అందువల్ల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సలహాలను పాటించడం, అవసరమైన చికిత్సను కొనసాగించడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

పట్టణ ప్రాంతాల్లో అత్యధిక కేసులు

నివాస ప్రాంతాల ఆధారంగా గుండె సంబంధిత అత్యవసర కేసులను పరిశీలిస్తే పట్టణ ప్రాంతాల్లో అత్యధికంగా 16,198 కేసులు అంటే 71 శాతం నమోదయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో 5,094 కేసులు అంటే 23 శాతం నమోదయ్యాయి. గిరిజన ప్రాంతాల్లో 1,407 కేసులు అంటే 6 శాతం నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

పట్టణ ప్రాంతాల్లో జనాభా అధికంగా ఉండటం, అత్యవసర వైద్య సేవలకు ప్రజలకు త్వరగా చేరువ కావడం, ఛాతినొప్పి లేదా ఇతర లక్షణాలు కనిపించినప్పుడు వైద్య సహాయం కోరే ధోరణి వంటి అంశాలు ఈ గణాంకాలపై ప్రభావం చూపి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే ప్రాంతాల వారీగా గుండె జబ్బుల తీవ్రతను అంచనా వేయాలంటే ఆయా ప్రాంతాల మొత్తం జనాభాతో పాటు ఇతర ఆరోగ్య సూచికలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఛాతినొప్పిని సాధారణ సమస్యగా భావించొద్దు

ఛాతిలో నొప్పి వచ్చిన ప్రతిసారీ అది గుండెపోటు అని చెప్పలేము. అయితే గుండె సంబంధిత అత్యవసర పరిస్థితి కావచ్చనే అనుమానం ఉన్నప్పుడు ఆలస్యం చేయకపోవడం చాలా ముఖ్యం. ఛాతిలో బిగుతు లేదా నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, తల తిరగడం, అకస్మాత్తుగా తీవ్రమైన నీరసం వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్య సహాయం పొందాలి.

ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల్లో రోగిని స్వయంగా వాహనంలో తీసుకెళ్లేందుకు ఆలస్యం చేయకుండా 108 అత్యవసర సేవలకు ఫోన్ చేయడం ద్వారా అంబులెన్స్ సహాయం పొందవచ్చు. అత్యవసర సిబ్బంది రోగిని త్వరగా ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

జీవనశైలిలో మార్పులు అవసరం

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, అధిక ఉప్పు, కొవ్వు పదార్థాలను తగ్గించడం, శారీరకంగా చురుకుగా ఉండటం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం, మద్యపానాన్ని నివారించడం లేదా తగ్గించడం, తగినంత నిద్రపోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి.


అలాగే రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ వంటి అంశాలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం ద్వారా ఆరోగ్య పరిస్థితిని ముందుగానే గుర్తించవచ్చు. ఇప్పటికే మధుమేహం, అధిక రక్తపోటు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనలను నిర్లక్ష్యం చేయకుండా చికిత్స కొనసాగించాలని సూచిస్తున్నారు.

అత్యవసర సమయంలో ఒక్క నిమిషం కూడా వృథా చేయొద్దు

గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సహాయం అందడం ఎంతో ముఖ్యమైన అంశం. అందుకే ఛాతినొప్పి వంటి లక్షణాలను తేలికగా తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేయడం మరిచిపోవద్దని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిలోనూ చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒక్కరోజు కార్యక్రమం కాకుండా ప్రతిరోజూ పాటించాల్సిన బాధ్యతగా భావించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఎల్లారెడ్డి డీఎల్పిఓకు సన్మానించిన ఆర్డీఓ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న ఎల్లారెడ్డి డీఎల్పిఓ సురేందర్ కు ఎల్లారెడ్డి ప్రభాకర్,ఆర్డీఓ కార్యాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల అధికారులు ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ ప్రభాకర్ మాట్లాడుతూ.. డీఎల్పిఓ సురేందర్ ప్రభుత్వ సేవలో అందించిన విశిష్టమైన సేవలను, విధి నిర్వహణలో చూపిన అంకితభావాన్ని కొనియాడారు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవలో పనిచేసి ప్రజలకు, పంచాయతీ రాజ్ శాఖకు అందించిన సేవలు మరువలేనివని, సహోద్యోగులతో కలిసి పనిచేసిన తీరు ఆదర్శనీయమని అన్నారు. అనంతరం డీఎల్పిఓ సురేందర్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, ఇతర డివిజన్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా యువతే.. దేశానికి బలం!

**నశాముక్త యువతతోనే వికసిత భారత్ సాధ్యం**

**విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి: డాక్టర్ సౌజన్య**



**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన, బలమైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని వైద్యాధికారి డాక్టర్ సౌజన్య అన్నారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. "నశాముక్త యువత--వికసిత భారత్" సంకల్పంలో భాగంగా విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ.. ఏ రూపంలోనైనా హానికరమైన మత్తుపదార్థాలను వినియోగిం చకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, పరిచయస్తులను కూడా మత్తుపదార్థాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబ జీవితం, ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. యువత దేశానికి ప్రధాన బలమని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన, చైతన్యవంతమైన, బాధ్యతాయుతమైన యువతను తీర్చిదిద్దడంలో కుటుంబం, విద్యాసంస్థలు, వైద్య సిబ్బంది, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మత్తుకు బానిస కావడం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతో పాటు ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. "మత్తుకు దూరంగా ఉండి.. జీవితంలో ఉత్తమ నైతిక విలువలను పాటిస్తూ.. నశాముక్త సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి" అని డాక్టర్ సౌజన్య కోరారు. అనంతరం విద్యార్థులతో మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త లావణ్య, ఆరోగ్య సిబ్బంది, గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బీర్కూర్ సొసైటీ మహాజనసభలో కీలక తీర్మానాలు!

**రైతుల మౌలిక వసతులకు పెద్దపీట..**

**గోదాముల నిర్మాణానికి ఆమోదం**

**1,250 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రెండు గోదాములు..**

**మూడు ఎకరాల భూమి కొనుగోలుకు నిర్ణయం**







**బీర్కూర్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంఘ సర్వసభ్య సమావేశం (మహాజనసభ)ను అధ్యక్షుడు కొల్లి గాంధీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నిర్వహిస్తున్న కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, రైతులకు అందుతున్న సేవలతో పాటు భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సంఘ కార్యదర్శి జి. శ్రీనివాస్ సభ్యులకు వివరించారు. అనంతరం రైతులు, సంఘ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక తీర్మానాలను మహాజనసభలో సభ్యులు ఆమోదించారు. సంఘ కార్యకలాపాలను మరింత విస్తరించడంతో పాటు రైతులకు పంట నిల్వ సౌకర్యాలు మెరుగుపర్చేందుకు గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చారు. బీర్కూర్ గ్రామంలోని సొసైటీ స్థలంలో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మించాలని తీర్మానించారు. అదేవిధంగా బరంగెడ్డి గ్రామంలోని సొసైటీ స్థలంలో 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మరో గోదాం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ రెండు గోదాములు అందుబాటులోకి వస్తే రైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు మరింత సౌకర్యం కలగడంతో పాటు పంటను వెంటనే తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని సమావేశంలో చర్చించారు. అలాగే కిష్టాపూర్‌లోని సొసైటీ గోదాం వద్ద ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని మరో తీర్మానం చేశారు. సొసైటీ కార్యకలాపాలను భవిష్యత్‌లో మరింత విస్తరించేందుకు అవసరమైన మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేయాలని సభ్యులు నిర్ణయించారు. హమాలీల విజ్ఞప్తిని కూడా మహాజనసభలో పరిగణనలోకి తీసుకున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న హమాలీ రేటును రూ.15 నుంచి రూ.16కు పెంచాలని తీర్మానించారు. రైతులు, సొసైటీ, హమాలీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సంఘ పరిధిలోని గ్రామాల సర్పంచులు, సంఘ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల పట్టా హక్కు కోసం కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనుల ధర్నా

**70 గిరిజన కుటుంబాలకు హక్కు పత్రాలు**

**మంజూరు చేయాలని డిమాండ్**

**60 ఏళ్లుగా సాగులో ఉన్నా పట్టాలు ఇవ్వలేదని ఆవేదన**

**అటవీ హక్కుల చట్టం ప్రకారం సమగ్ర సర్వే చేపట్టాలని విజ్ఞప్తి**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** తమకు సాగులో ఉన్న భూములపై పట్టా హక్కు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తాండాకు చెందిన సుమారు 70 గిరిజన కుటుంబాలకు భూములపై హక్కు పత్రాలు అందించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. పెద్ద సంఖ్యలో తండావాసులు, గిరిజన రైతులు ధర్నాలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతీరామ్ నాయక్ మాట్లాడుతూ.. హాజీపూర్ తాండాకు చెందిన గిరిజన కుటుంబాలు సుమారు 60 సంవత్సరాలుగా వివిధ సర్వే నంబర్లలోని భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సర్వే నంబర్ 66లో 40 ఎకరాలు, సర్వే నంబర్ 176లో 13 ఎకరాలు, సర్వే నంబర్ 177లో 40 ఎకరాలతో పాటు మరో 40 ఎకరాల పోడు భూమిని గిరిజన కుటుంబాలు సాగు చేస్తున్నాయని పేర్కొన్నారు. తరతరాలుగా భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క గుంట భూమికి కూడా పట్టా హక్కు పత్రాలు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్లుగా సాగు.. పట్టాలు మాత్రం లేవు తమ జీవనాధారం పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉందని, సాగు చేసుకుంటున్న భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని గిరిజన కుటుంబాలు కోరుతున్నాయి. భూములపై హక్కు పత్రాలు లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. అర్హత ఉన్న గిరిజన కుటుంబాల భూములను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో సర్వే నిర్వహించాలని కోరారు. అటవీ అధికారులు తండావాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులను కేసులు పెడతామని, జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని మోతీరామ్ నాయక్ ఆరోపించారు. సాగులో ఉన్న భూముల విషయంలో గిరిజన కుటుంబాలకు భరోసా కల్పించడంతో పాటు సమస్యను చట్టపరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించాలి**

అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం అర్హులైన గిరిజనుల సాగు భూములను గుర్తించి, నిబంధనల ప్రకారం హక్కు పత్రాలు మంజూరు చేయాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. భూములపై హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన కుటుంబాల వివరాలను పరిశీలించి, గ్రామస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు. అధికారులు పారదర్శకంగా సర్వే చేపట్టి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**సమగ్ర సర్వే నిర్వహించి న్యాయం చేయాలి**

హాజీపూర్ తాండాలోని 70 గిరిజన కుటుంబాల భూములపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని, సాగు చేస్తున్న భూముల వివరాలను నమోదు చేసి అర్హులైన వారికి పట్టా హక్కు పత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు మోతీరామ్ నాయక్ తెలిపారు. దశాబ్దాలుగా సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించడం ద్వారా గిరిజన కుటుంబాలకు భద్రత కల్పించాలని అన్నారు. గిరిజనుల భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. గిరిజన కుటుంబాల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చౌహాన్ వినోద్ నాయక్, ఎంపీటీసీ కిషన్ నాయక్, నరేష్ నాయక్, శంకర్ నాయక్, దేవుల నాయక్, సురేందర్ నాయక్, దేవి సింగ్, రెడ్డి నాయక్, బిఖ్యా నాయక్, ముద్రచా నర్సింగ్ నాయక్, తర్య నాయక్, లూనావత్ లాలు నాయక్, రామ్చంద్ నాయక్, సరియా నాయక్తో పాటు హాజీపూర్ తాండాకు చెందిన గిరిజన రైతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గామాత షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

**చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గామాత షెడ్డు నిర్మాణం నిమిత్తం సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువుగా షెడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, షెడ్డు నిర్మాణ స్థలంలో భూమిపూజ చేశారు. గ్రామంలో యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంలో చైతన్య యూత్ క్లబ్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. దుర్గామాత షెడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు వివిధ కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మాధవి రవీందర్, 35వ వార్డు కౌన్సిలర్ భోజనగారి రేవతి రాజు, పాటిల్ సొసైటీ డైరెక్టర్ నీలం లక్ష్మీ వెంకటి, బీఆర్ఎస్ నాయకులు పెద్దోళ్ల శశిధర్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు ధ్యావరీ నవీన్, కార్యదర్శి గోలి నరేష్, ఉపాధ్యక్షుడు నీలం రవి, ధ్యావరీ నరేష్, దేవల శేఖర్, తూర్పు నరేష్, సూరం మధు, సంఘ సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




దుర్గామాత షెడ్డు నిర్మాణానికి గ్రామ ప్రజలు, దాతలు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## వెల్లుట్లలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28:(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భగత్ సింగ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ సాయిలు పటేల్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భగత్ సింగ్ దేశభక్తి, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం సర్పంచ్ సాయిలు పటేల్ మాట్లాడుతూ... భగత్ సింగ్ లాంటి యువ వీరుల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని, దేశం కోసం 23 ఏళ్లకే ప్రాణ త్యాగం చేసిన ఆయన ఆదర్శం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత కదలాలి!




**అన్యాయాలపై ప్రశ్నించే తత్వమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి**

**దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడి ఆశయాలను కొనసాగించాలి**

**బీర్కూర్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే పోరాట బాట పట్టి, తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, పిడిఎసఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్‌రాజ్ అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్రను స్మరించుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన భగత్‌సింగ్.. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప విప్లవ వీరుడని వారు కొనియాడారు. దేశం కోసం ఆయన చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగత్‌సింగ్ జీవితం కేవలం చరిత్ర పుటల్లో నిలిచిపోయిన ఘట్టం కాదని, నేటి సమాజానికి అనేక విలువలను నేర్పే స్ఫూర్తిదాయక జీవితం అని అన్నారు. యువతలో దేశభక్తితో పాటు సమాజంపై బాధ్యత, ప్రశ్నించే తత్వం, ప్రజా సమస్యలపై స్పందించే చైతన్యం పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో ఎక్కడ అన్యాయం, అక్రమం జరిగినా దానిపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నించే ధైర్యాన్ని యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధానాలు, నిర్ణయాలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా ఎదగాలని, సమాజ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. భగత్‌సింగ్ చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమీర్, కుర్రి కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతాయిపల్లిలో మండల స్థాయి కోకో క్రీడ ఉత్సవాలు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ సెప్టెంబర్ 28** లింగంపేట మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అంతర పాఠశాలశ్రీఖ కోకో క్రీడోత్సవాలను మండల విద్యాశాఖ అధికారి వంచ అంజలి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు ఈ పోటీలలో అండర్ 14 అండర్ 17 విభాగాల్లో మొత్తం 25 జట్టు పాల్గొన్నాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని అన్నారు పోటీల అనంతరం నిర్వహించిన విజేతలకు మండల విద్యాశాఖ అధికారి వంచ అంజల్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వసుధ, వహీద్ సిద్ధికి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఎస్ జి ఎఫ్ మండల ఆర్గనైజర్ పిడి రాజా గౌడ్, గ్రామ సర్పంచ్ నీరడి సావిత్రి, ఉపసర్పంచ్ నంద బాలయ్య, ఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మి, వి డి సి అధ్యక్షులు అల్లూరి, ప్రధాన కార్యదర్శి రామలింగం, లక్ష్మీనారాయణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు కోకో పోటీల విజేతలు అండర్ 17 బాలురు ప్రథమ స్థానం, టీజీ ఎంఆర్ఎఫ్, లింగంపేట్ ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ శెట్టిపల్లి, అండర్ 17 బాలికలు ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ శెట్పల్లి,ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ రెడ్డి, అండర్ 14 బాలికలు ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ రెడ్డి, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్, లింగంపేట్, అండర్ 14, బాలురు ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్( బి) లింగంపేట్, ద్వితీయ స్థానం టీజీ ఎంఆర్ ఎస్ లింగంపేట్. వీరిని విజేతలుగా ప్రకటించారు.

# ఇస్రోజీవాడిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం..
గ్రామంలో పండుగ వాతావరణం
ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సొంత ఇల్లు లేని పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోయడంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమకు సొంతింటి కల నెరవేరబోతుండటంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ద్వారా ప్రయోజనం అందేలా గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తూ, నిర్మాణ పనుల్లో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం**

ఇన్నాళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా భరోసా కలుగుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు. తమ ఇంటి నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం ప్రారంభం కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన అనంతరం కుటుంబాలకు శాశ్వత నివాసం ఏర్పడటంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు సజావుగా సాగేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. నిర్మాణ సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసుకోవాలని కోరారు.

**సమన్వయంతో ముందుకు**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో గ్రామపంచాయతీ పాలకవర్గం, ఇందిరమ్మ కమిటీ, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవసరమైన సమాచారం అందిస్తూ, సమస్యలు ఉంటే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, వార్డు సభ్యుడు దుబ్బాక సంతోష్, పీఏసీఎస్ డైరెక్టర్ కానుకంటి చిన్న సాయిలు, గ్రామపంచాయతీ సెక్రటరీ రవీందర్ రావు, కంకంటి మొగలాయ, లక్ష్మీ సాయి కుమార్, గైని రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లోకోటి యమున బాయి, చెటుకూరి అశోక్, దుబ్బాక స్వామి, పాల్వంచ మనవ్వ తదితరులు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహకరించారు.

**సొంతింటి కల సాకారం దిశగా అడుగులు**

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం ద్వారా ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో మరో ముందడుగు పడిందని గ్రామస్తులు తెలిపారు. సొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యమైన కల అని, ఆ కలను సాకారం చేసుకునే అవకాశం రావడం సంతోషకరమైన విషయమని లబ్ధిదారులు పేర్కొన్నారు. గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని



కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కేవలం ఇల్లు నిర్మించుకోవడానికి మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పిస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఆయా కుటుంబాలకు స్థిరమైన నివాస వసతి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. లబ్ధిదారులు, గ్రామస్తులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా అందరూ కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపరూ

## జిల్లా ప్రజావాణిలో 117 ఫిర్యాదులు



స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 117 ఫిర్యాదులు, వినతులు అందినట్లు తెలిపారు.ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నందున, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వారి సమస్యలను సానుకూలంగా విని నిబంధనల పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్ఓ పాండు, సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులకు సబ్సిడీపై వాహనాల మంజూరు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీపై వాహనాలను మంజూరు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిషోర్, పాల్గొని లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. వాహనాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, లబ్ధిదారులకు తాళం చెవులను అందజేశారు. ఈ పథకం కింద రూ.3 లక్షల యూనిట్ విలువ కలిగిన మూడు చక్రాల సామగ్రి రవాణా వాహనానికి 40 శాతం సబ్సిడీ మంజూరు చేయగా, లబ్ధిదారుగా గర్గుల్ గ్రామానికి చెందిన గుంటికాది కళావతి ఎంపికయ్యారు. అదేవిధంగా రూ.10 లక్షల యూనిట్ విలువ కలిగిన చేపల సంచార విక్రయ వాహనానికి 40 శాతం సబ్సిడీ మంజూరు చేయగా, లబ్ధిదారుగా , బీబీపేట గ్రామానికి చెందిన పంపరి లక్ష్మి ఎంపికయ్యారు. మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని తమ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ మత్స్యశాఖ ద్వారా అందిస్తున్న సహాయ సహకారాలను వినియోగించుకొని జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లయక్ మొయినుద్దీన్, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలి







ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిశోర్
తాగునీరు, రహదారులు,'జలసిరి'
గ్రామీణ మౌలిక వసతులపై సమీక్ష

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ విభాగాల ప్రతినిధులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి, పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమీక్షా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ దానకిశోర్ మాట్లాడుతూ, హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామ సమైక్య అదనపు భవనాలు మరియు గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మరియు లింక్ రోడ్లకు సంబంధించిన వివరాలను విడివిడిగా నివేదించాలన్నారు. పరిపాలనా అనుమతి పొంది 60 రోజుల కంటే ఎక్కువ సమయం ముగిసినా ఇంకా పనులు ప్రారంభించని అంశాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రహదారి పనుల ప్రతిపాదనలను రెండు కేటగిరీలుగా వర్గీకరించాలని సూచించారు: (1) అత్యంత ప్రాధాన్యత కలిగిన మట్టి/లింక్ రోడ్లను బి.టి. రోడ్లుగా మార్చడం, (2) ఉపాధి హామీ కింద నిర్మించే రోడ్ల పనులు.
భూగర్భ జలమట్టాలను పెంచేందుకు 'జలసిరి' కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట తప్పనిసరిగా నిర్మించుకునేలా ప్రజలను, రైతులను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ప్రతి బొట్టునూ సంరక్షించడం ద్వారానే భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చని స్పష్టం చేశారు. గ్రామీణ నీటి సరఫరా పథకాల ద్వారా ప్రజలకు నిరంతరాయంగా పరిశుభ్రమైన తాగునీరు అందేలా చూడాలని, పైప్‌లైన్లు మరియు పంపింగ్ వ్యవస్థల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సమావేశం అనంతరం ప్రాంగణంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిశోర్, జిల్లా కలెక్టర్ మరియు ఇతర విఐపి అతిథులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీటి సంరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు విస్తృతంగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యతను అధికారులు, స్థానికులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఎన్సీ జగదీష్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు మరియు ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డిలో ఘనంగా గణేష్ శోభాయాత్ర


14 రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు.
. భక్తిశ్రద్ధలతో నిమజ్జనం
50 గణేష్ విగ్రహాలతో సందడిగా సాగిన శోభాయాత్ర
ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనోత్సవం

**కామారెడ్డి , సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద 14 రోజుల పాటు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆదివారం రాత్రి ప్రారంభమైన గణేష్ శోభాయాత్ర సోమవారం వరకు కొనసాగింది. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా గణనాథుల విగ్రహాలను ఊరేగిస్తూ భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆయా విగ్రహాలను నిమజ్జనం చేశారు. చిన్న మల్లారెడ్డి గ్రామానికి గణేష్ ఉత్సవాల విషయంలో ప్రత్యేకమైన ఆనవాయితీ ఉంది. సాధారణంగా అనేక గ్రామాల్లో వినాయకుడిని తొమ్మిది రోజుల పాటు పూజించి నిమజ్జనం చేస్తుండగా, చిన్న మల్లారెడ్డి గ్రామంలో మాత్రం గణనాథుడికి 14 రోజుల పాటు పూజలు నిర్వహించడం ప్రత్యేకతగా కొనసాగుతోంది. కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు పూర్తయిన అనంతరం చిన్న మల్లారెడ్డి గ్రామంలో నిమజ్జనోత్సవాన్ని నిర్వహించడం ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు.ఈ ఏడాది గ్రామంలో మొత్తం సుమారు 50 గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. గణేష్ మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిమజ్జనోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. డప్పులు, మేళతాళాలు, భక్తి గీతాల మధ్య గణేష్ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ఊరేగించారు. యువత ఉత్సాహంగా పాల్గొంటూ నృత్యాలు చేస్తూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. మహిళలు, చిన్నారులు సైతం శోభాయాత్రను తిలకిస్తూ భక్తిభావంతో పాల్గొన్నారు. పలుచోట్ల భక్తులు గణనాథుడికి హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శోభాయాత్ర సాగుతున్న సమయంలో గ్రామంలోని ప్రధాన వీధులు భక్తులతో సందడిగా మారాయి. గణేష్ మండపాల నిర్వాహకులు తమ తమ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శోభాయాత్రలో పాల్గొన్నారు. గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

**సమన్వయంతో ఏర్పాట్లు**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు. శోభాయాత్రలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు.





గణేష్ మండపాల నిర్వాహకులతో ముందస్తుగా సమన్వయం చేసుకుని నిమజ్జన కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించారు.
గ్రామ ప్రజల సహకారంతో శోభాయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగింది. గణేష్ మండపాల నిర్వాహకులు, యువత, గ్రామ పాలకవర్గ సభ్యులు నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించారు. 14 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడికి చివరి రోజు భక్తులు కన్నులపండువగా వీడ్కోలు పలికారు.



గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఐక్యత, భక్తి భావం వెల్లివిరిసిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కొనసాగుతున్న 14 రోజుల గణేష్ ఉత్సవాల సంప్రదాయం ఈ ఏడాది కూడా ఘనంగా కొనసాగడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియడంతో గణేష్ ఉత్సవాలకు విజయవంతంగా ముగింపు పలికారు.

# ఫరీద్‌పేటలో బెల్ట్‌షాపుల దందా.

**పంచాయతీ కార్యాలయంలోనే వేలం పాటలు!**

**సర్పంచ్, ఉప సర్పంచ్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం**

**గ్రామ పాలకవర్గ సభ్యులకు సమాచారం లేకుండానే టెండర్ల ప్రక్రియ సాగిందంటూ ఆరోపణలు**

**బెల్ట్‌షాపుల ఏర్పాటును అడ్డుకోవాలని అధికారులకు గ్రామస్తుల డిమాండ్**





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను అరికట్టాల్సిన ప్రజాప్రతినిధులే వాటి ఏర్పాటుకు సహకరిస్తున్నారంటూ ఫరీద్‌పేట గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచ మండలం ఫరీద్‌పేట గ్రామంలో బెల్ట్‌షాపుల ఏర్పాటుకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం.. బెల్ట్‌షాపుల ఏర్పాటుకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే టెండర్ల ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో టెంట్లు ఏర్పాటు చేసి వేలం పాటలు నిర్వహించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ ప్రక్రియలో ఉప సర్పంచ్ బాల గౌడ్ స్వయంగా పాల్గొన్నారని వారు ఆరోపిస్తున్నారు. గ్రామ పాలకవర్గ సభ్యులందరికీ సమాచారం ఇవ్వకుండా ఇలాంటి ప్రక్రియను ఎలా నిర్వహిస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

**గ్రామ యువతపై ప్రభావం పడుతుందని ఆందోళన**

గ్రామంలో బెల్ట్‌షాపులు ఏర్పాటు చేయడం వల్ల యువతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మద్యం వినియోగంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో గ్రామంలో మరిన్ని బెల్ట్‌షాపులకు అవకాశం కల్పించడం సరికాదని వారు పేర్కొంటున్నారు. పచ్చని పల్లెల్లో ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు.

**ప్రజలకు తెలియకుండా ప్రక్రియ ఎందుకు?**

గ్రామ పంచాయతీకి సంబంధించిన వ్యవహారాల్లో పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామ పాలకవర్గ సభ్యులకు, ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా పంచాయతీ కార్యాలయంలోనే టెండర్ల ప్రక్రియ నిర్వహించడంపై వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారికంగా ఎలాంటి అనుమతులు ఉన్నాయి? టెండర్ల ప్రక్రియకు ఎవరు అనుమతి ఇచ్చారు? పంచాయతీ తీర్మానం ఉందా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**అక్రమ టెండర్లను నిలిపివేయాలి**

బెల్ట్‌షాపుల ఏర్పాటుకు సంబంధించి జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు చేపట్టినా సహించేది లేదని హెచ్చరించారు. గ్రామ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.

**అధికారుల విచారణకు డిమాండ్**

ఫరీద్‌పేటలో బెల్ట్‌షాపుల ఏర్పాటుకు సంబంధించి జరుగుతున్న పరిణామాలపై సంబంధిత ఎక్సైజ్, పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో వేలం పాటలు నిర్వహించినట్లు వచ్చిన ఆరోపణలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫరీద్‌పేటలో బెల్ట్‌షాపుల ఏర్పాటును అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించి ఫిర్యాదులు చేయడంతో పాటు చట్టపరమైన మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనుల ధర్నా

**హాజీపూర్ తాండా భూములకు పట్టా**

**హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్**

**70 గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి**





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తాండాకు చెందిన గిరిజన కుటుంబాలకు వారు సాగు చేసుకుంటున్న భూములపై పట్టా హక్కు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజీపూర్ తాండా గిరిజనులు, రైతులు ధర్నాలో పాల్గొని తమ భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతీరామ్ నాయక్ మాట్లాడుతూ.. హాజీపూర్ తాండాకు చెందిన సుమారు 70 గిరిజన కుటుంబాలు గత 60 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. సర్వే నంబర్ 66లో సుమారు 40 ఎకరాలు, సర్వే నంబర్ 176లో 13 ఎకరాలు, సర్వే నంబర్ 177లో 40 ఎకరాలతో పాటు మరో 40 ఎకరాల పోడు భూమిని తండావాసులు సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క గుంట భూమికి కూడా పట్టా హక్కు పత్రాలు అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూములపై హక్కులు లేకపోవడంతో గిరిజన కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సాగు చేసుకుంటున్న భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.

**అటవీ అధికారులపై ఆరోపణలు**

తండావాసులను అటవీ అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, భూముల్లో సాగు చేస్తే కేసులు నమోదు చేస్తామని, జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని మోతీరామ్ నాయక్ ఆరోపించారు. తరతరాలుగా భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. గిరిజనుల జీవనాధారమైన భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

**అటవీ హక్కుల చట్టం ప్రకారం సర్వే చేయాలి**

అటవీ హక్కుల చట్టం, 2006 నిబంధనల ప్రకారం అర్హులైన గిరిజన కుటుంబాల సాగు భూములను సమగ్రంగా సర్వే చేసి, వారి హక్కులను గుర్తించాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. భూములపై వాస్తవ పరిస్థితులను అధికారులు పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి హక్కు పత్రాలు అందించాలని కోరారు. హాజీపూర్ తాండాలోని భూములపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, సాగు చేస్తున్న 70 గిరిజన కుటుంబాలకు పట్టా హక్కు పత్రాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు మోతీరామ్ నాయక్ తెలిపారు. గిరిజన కుటుంబాలకు భూమిపై చట్టబద్ధమైన హక్కు కల్పించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజనుల భూముల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**భారీగా పాల్గొన్న గిరిజనులు**

ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చౌహాన్ వినోద్ నాయక్, ఎంపీటీసీ కిషన్ నాయక్, నరేష్ నాయక్, శంకర్ నాయక్, దేవుల నాయక్, సురేందర్ నాయక్, దేవి సింగ్, రెడ్డి నాయక్, బిఖ్యా నాయక్, ముద్రచా నర్సింగ్ నాయక్, తర్య నాయక్, లూనావత్ లాలు నాయక్, రామ్చంద్ నాయక్, సరియా నాయక్‌తో పాటు హాజీపూర్ తాండాకు చెందిన పలువురు గిరిజన రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## నలుగురు విలేకరులు అరెస్ట్

**కేసు వివరాలను వెల్లడించిన ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు**




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** వడ్ల లోడ్ లారీని అడ్డగించి తాము విలేకరులమంటూ బెదిరించి రూ.1.20 లక్షలు డిమాండ్ చేసిన కేసులో నలుగురు నిందితులను ఎల్లారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు. ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితుల నుండి నేరానికి ఉపయోగించిన వ్యాగనర్ కారు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నమన్నారు. ఫిర్యాదుదారుడు బూరుగుపల్లికి చెందిన సకినాల సురేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 26.09.2026 రాత్రి వడ్ల లోడుతో వెళ్తున్న లారీ నంబర్ టీఎస్ 05 యూడీ 4689ను మల్లాయిపల్లి గ్రామ శివారులోని పోచారం కెనాల్ సమీపంలో వ్యాగనర్ కారుతో అడ్డగించారు. తాము విలేకరులమని చెప్పి లారీలోని వడ్లకు సంబంధించిన పత్రాలు చూపించాలని డ్రైవర్‌ను బెదిరించారు. పత్రాలు చూపించకపోతే నలుగురికి ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున మొత్తం రూ.1,20,000 ఇవ్వాలని డిమాండ్ చేసి, డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని, పోలీసులకు పట్టించి కేసులు పెట్టిస్తామని బెదిరించినట్లు దర్యాప్తులో తేలింది.ఫిర్యాదుపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ఎల్లారెడ్డి సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించినవారు మోసిన్, బాన్సువాడ - బతుకమ్మ ప్రింట్ మీడియా రిపోర్టర్, ఎడ్ల మహేష్ కుమార్, బాన్సువాడ - జనహితం ఈ-పేపర్ ఓ ఎం2న్యూస్ యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్,బుద్దే ఆనంద్, మీర్జాపూర్ గ్రామం - జనసాక్షి ఈ-పేపర్ రిపోర్టర్, గాండ్ల సుధీర్ కుమార్, బాన్సువాడ - మనం న్యూస్ పేపర్ స్టాఫ్ రిపోర్టర్ చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. వృత్తి లేదా హోదాను అడ్డుపెట్టుకుని చట్టాన్ని ఉల్లంఘించినా, నేరాలకు పాల్పడినా ఎవరైనా చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోలేరని ఎస్పీ హెచ్చరించినట్లు డీఎస్పీ తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి శ్రీ వర్ధన్ నాలుగో జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ, వారిలో పరస్పర స్నేహభావం, ఆనందాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ వర్ధన్‌కు నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజల సమక్షంలో జన్మదిన వేడుకలు జరపడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల పుట్టినరోజులను అంగన్‌వాడీ కేంద్రాల్లో అందరి సమక్షంలో నిర్వహించడం ద్వారా పిల్లల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ (శ్రీను నాయక్), అంగన్‌వాడీ టీచర్ సుకన్య, వార్డు సభ్యులు శివకుమార్, కారోబార్ మంగ్యా, అంగన్‌వాడీ ఆయా, చిన్నారులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వర్ధన్‌కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





**ప్రజా జ్యోతి లింగంపేట సెప్టెంబర్ 28** లింగంపేట మండలంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ గోకుల్ సాయిరాం యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎలక్షన్ కమిషన్ ఎస్ఐఆర్ ఓట్ల నమోదు ప్రక్రియలలో అవకతవకలపై నిరసనగా చేపట్టిన ధర్నా కార్యక్రమం సర్పంచ్ గోకుల్ సాయిరాం యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## యువసేనా యూత్ నూతన కార్యవర్గం





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** యువసేన యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బోల్గని శ్రీనివాస్,బండకింది రమేష్, పూజారీ బాల ప్రసాద్లు తెలిపారు. యువసేన యూత్ నూతన అద్యక్షులుగా పూర్ణచందర్,ఉపాద్యక్షులుగా తూర్పు శ్రీనివాస్, కోశాధికారిగా ఒంటరి నర్సారెడ్డి,కార్యదర్శిగా ఎర్ర రాజు,సహ కార్యదర్శిగా శ్యాంరావ్, మీడియా ఇంచార్జ్ రామాగౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ మంగి గోవింద్ నాయక్, ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల పంపిణీ లో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మంగి గోవింద్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక మంచి పథకాలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచ్ సర్మన్ నాయక్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, జిపిఓ స్వామి, డీలర్ లచ్చిరాం, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుక్కలు కోతులతో ప్రజలకు ఇబ్బందులు





**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 28** లింగంపేట మండల కేంద్రంలో కుక్కలు కోతుల బెడద తీవ్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి వీధిలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో పిల్లలు, వృద్ధులు, మహిళలు, గురవుతున్నారు. ఎప్పుడు తమపై దూసుకు వస్తాయేమో అని ఆందోళన చెందుతున్నారు మరోవైపు కోతులు కూడా అధికంగా సంచరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

## బంగారు పతకలతో బారిలో గెలిచిన గురుకుల విద్యార్థులు



**సదాశివనగర్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన అమృత. 12వ రాష్ట్రస్థాయి జవలిన్ త్రో విభాగంలో బంగారు పతకం సాధించింది. అలాగే జవలిన్ త్రో విభాగంలో నవ్య శ్రీ వెండి పతకం సాధించింది. 4ఐ100 మీటర్స్ రిలే రేసులో వెండి పతకం సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి. అధ్యాపక బృందం వ్యాయామ ఉపాధ్యాయురాలు రమాదేవి. పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## తొమ్మిది నెలలుగా మురుగు నీటితో సహవాసం





**దోమల బెడదతో అనారోగ్యం**

**జిల్లా అధికారులను ఆశ్రయించిన గ్రామస్తుడు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** తొమ్మిది నెలలుగా ఇంటి ముందు మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు, సుందెలుకల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ముదం నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం గ్రామపంచాయతీ అధికారులు, సర్పంచ్‌కు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇంటి ముందు మురుగునీరు నిలిచి ఉండటంతో దోమలు, సుందెలుకలు పెరిగిపోయాయని, వాటి బెడదతో ఆరోగ్యం దెబ్బతింటోందని నర్సింలు తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గతంలో సర్పంచ్‌ను కోరినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజావాణికి వెళ్లిన విషయాన్ని సర్పంచ్‌కు చెప్పగా, “ప్రజావాణికి వెళ్లిన దగ్గరికే వెళ్లండి” అంటూ చెప్తున్నారని నర్సింలు పేర్కొన్నారు.తన ఇంటి ముందు ఓ వ్యక్తి ఇంటి నుంచి మురుగునీరు దాటి వెళ్లేందుకు రోడ్డుపై ఇటుకలతో కట్ట నిర్మించి, దానిపై పైపు వేసి సిమెంట్ పోశారని తెలిపారు. దీంతో అక్కడ అడ్డుకట్ట ఏర్పడి పై నుంచి వచ్చే వర్షపు నీరు సైతం ముందుకు వెళ్లకుండా నిలిచిపోతోందన్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ పాలక సిబ్బందికి తెలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తన సమస్యపై అధికారులు స్పందించి ఇంటి ముందు నిలిచిన మురుగునీటిని తొలగించడంతో పాటు భవిష్యత్తులో నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో మరోసారి దరఖాస్తు సమర్పించినట్లు నర్సింలు తెలిపారు.

## ఎల్లారెడ్డి డీఎల్పీఓకు సన్మానించిన ఆర్డీఓ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి )**ఈనెలలో పదవీ విరమణ పొందుతున్న ఎల్లారెడ్డి డీఎల్పీఓ సురేందర్ కు ఎల్లారెడ్డి ప్రభాకర్,ఆర్డీఓ కార్యాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల అధికారులు ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ ప్రభాకర్ మాట్లాడుతూ.. డీఎల్పీఓ సురేందర్ ప్రభుత్వ సేవలో అందించిన విశిష్టమైన సేవలను, విధి నిర్వహణలో చూపిన అంకితభావాన్ని కొనియాడారు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవలో పనిచేసి ప్రజలకు, పంచాయతీ రాజ్ శాఖకు అందించిన సేవలు మరువలేనివని, సహోద్యోగులతో కలిసి పనిచేసిన తీరు ఆదర్శనీయమని అన్నారు. అనంతరం డీఎల్పీఓ సురేందర్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, ఇతర డివిజన్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# నోటీసులను లైట్ తీసుకుంటున్న రెస్టారెంట్లు



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో టీజీ సేఫ్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలు బయటపడ్డాయి. మొత్తం 20 సంస్థలను తనిఖీ చేయగా.. తీవ్రమైన లోపాలు గుర్తించిన 11 సంస్థల ఫుడ్ లైసెన్సులను సస్పెండ్ చేసి.. మూసేయాలని ఆదేశించారు. కొన్ని కిచెన్లలో ఎలుకలు, బొద్దింకలు, ఫంగస్ పట్టిన ఆహారం, గడువు ముగిసిన పదార్థాలు, అపరిశుభ్రమైన నిల్వ పరిస్థితులు గుర్తించారు. అయితే లైసెన్స్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ కొన్ని హోటళ్లు ఇంకా ఓపెన్ చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లపై తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ ( టీజీ సేఫ్ ) అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాల్లోని 20 ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో టీజీ సేఫ్ ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. కిచెన్‌లలో అపరిశుభ్రత, పురుగులు, ఎలుకల సంచారం, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సరిగా నిల్వ చేయని ముడిసరుకులు వంటి అనేక లోపాలను అధికారులు గుర్తించారు.తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు గుర్తించిన 11 హోటళ్ల ఫుడ్ లైసెన్సులను టీజీ సేఫ్ అధికారులు సస్పెండ్ చేశారు. తక్షణమే హోటళ్లలో కార్యకలాపాలు నిలిపివేసి.. మూసేయాలని ఆదేశించారు. మరో 6 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు.. 3 రెస్టారెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో గుర్తించిన అనుమానాస్పద ఆహార పదార్థాల నుంచి శాంపిళ్లను సేకరించి పరీక్షలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు. అయితే టీజీ సేఫ్ అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు వాటిని పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మరీ ముఖ్యంగా గచ్చిబౌలిలోని ‘అంతేరా కిచెన్ అండ్ బార్’పై అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగినట్లు తెలుస్తోంది. లైసెన్స్‌పై చర్యలు తీసుకున్నప్పటికీ మరుసటి రోజు కూడా రెస్టారెంట్ తెరిచి ఉండటాన్ని టీజీ సేఫ్ అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలకు కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించిన నేపథ్యంలో వాటిని అమలు చేయకపోతే తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ముఖ్యంగా ప్రజలు నేరుగా వినియోగించే ఆహారానికి సంబంధించిన అంశం కావడంతో అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తనిఖీల్లో కొన్ని రెస్టారెంట్ల వంటగదుల్లో పరిస్థితులు అధికారులను విస్మయానికి గురిచేశాయి. హైటెక్ సిటీలోని ‘మొనాస్టరీ’లో ఫంగస్ పట్టిన కూరగాయలు, కుళ్లిన గుడ్లు, సరైన లేబులింగ్ లేని ఉత్పత్తులను గుర్తించారు. గచ్చిబౌలిలోని ‘శివాని ది రెస్టారెంట్ అండ్ బార్’లో మురికిగా ఉన్న కిచెన్ ఫ్లోర్‌తో పాటు పురుగులు పట్టిన ఆహార ధాన్యాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.అదే ప్రాంతంలోని ‘అల్ సబా’ రెస్టారెంట్‌లో కిచెన్ చిమ్నీలు జిడ్డుగా ఉండటం, సిబ్బంది గుట్కా నములుతూ పనిచేయడం, సిగరెట్ బడ్స్ కనిపించడం వంటి లోపాలు గుర్తించారు. ఫ్రిజ్‌లలో ఉడికించిన ఆహారాన్ని, పచ్చి మాంసాన్ని కలిపి నిల్వ చేసినట్లు కూడా అధికారులు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ‘లక్కీ మల్టీకుసిన్’, ‘సాయి రామ్ మెస్’లో అపరిశుభ్రమైన ఫ్రిజ్‌లు, పురుగులు పట్టిన మైదా, మినప్పప్పు వంటి పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే తొలగించారు.గచ్చిబౌలిలోని ‘ఉడుపీస్ ఉపహార్’లో మురుగునీటి డ్రెయిన్లు బ్లాక్ కావడంతో దుర్వాసన వస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఎలుకల సంచారాన్ని కూడా అధికారులు గమనించారు. హైటెక్ సిటీలోని ‘కోల్ స్పార్క్’లో ఫంగస్ పట్టిన 22 కిలోల వేరుశెనగలు, 25 కిలోల మిరియాలు, 8.9 కిలోల జీడిపప్పును స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.‘కాంచీ కేఫ్’లో సీలింగ్‌పై సాలెగూళ్లు, పాడైన ముడిసరుకులు ఉన్నట్లు గుర్తించారు. ఇన్‌ఆర్బిట్ మాల్‌లోని ‘అమ్ ఆహా తెలుగు కిచెన్’లో ఎలుకలు కొరికిన మయోనైజ్ ప్యాకెట్లు, ఆహార పదార్థాల్లో బొద్దింకలు ఉన్నట్లు తనిఖీల్లో బయటపడింది. అదే మాల్‌లోని ‘ఫ్యూజన్ 9/ఆమ్నీషియా స్కై బార్’లో ఎలుకల విసర్జన ఆనవాళ్లు, ఫంగస్ పట్టిన క్యారెట్లను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.తీవ్రమైన ఉల్లంఘనలు కాకుండా సరిదిద్దాల్సిన లోపాలు ఉన్నట్లు గుర్తించిన ఆరు సంస్థలకు టీజీ సేఫ్ అధికారులు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. మాదాపూర్‌లోని రామేశ్వరం కేఫ్, గచ్చిబౌలిలోని ఇష్టా (విరుంత ఫుడ్స్), సాహిబ్స్ బార్బెక్యూ, పక్కా లోకల్, గచ్చిబౌలి హోటల్ షాదాబ్, షా ఘౌస్ రెస్టారెంట్లు ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సంస్థల్లో తీసుకున్న పారిశుధ్య చర్యలను పరిశీలించేందుకు రీ-ఇన్‌స్పెక్షన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితుల్లో మెరుగుదల లేకపోతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.టీజీ సేఫ్ స్పెషల్ టీమ్స్ నిర్వహించిన ఈ తనిఖీల్లో హోటల్ అవసా, మినర్వా గ్రాండ్, 63 డిగ్రీస్ మోడర్న్ రీజినల్ బఫే వంటి సంస్థలను కూడా పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాలు, వంటగది పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వ, ఆహార పదార్థాల గడువు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఆహార పదార్థాల నుంచి శాంపిళ్లు సేకరించి ల్యాబ్‌లకు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. వాటి పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.రెస్టారెంట్లలో ఆహారం తీసుకునే ముందు పరిశుభ్రత, ఆహార నాణ్యత, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ వంటి అంశాలను గమనించాలని నిపుణులు హితవు పలుకుతున్నారు. ఒకవైపు అధికారులు తనిఖీలు చేసి ఉల్లంఘనలను గుర్తిస్తున్న సమయంలోనే.. మరోవైపు వారి ఆదేశాలు జారీ చేసిన సంస్థలు తిరిగి కార్యకలాపాలు కొనసాగిస్తే ప్రజారోగ్య పరంగా ఆందోళన కలిగించే పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు. లైసెన్సులు సస్పెండ్ చేసిన తర్వాత కూడా నిబంధనలు ఉల్లంఘిస్తూ కార్యకలాపాలు కొనసాగించే సంస్థలపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయపడుతున్నారు.

# మంత్రివర్గ విస్తరణకు మళ్లీ బ్రేక్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణ అంశం ఎప్పుడూ వార్తల్లో ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ఇప్పటివరకూ పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పడలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ఏడాది ఆఖరు వరకు లేదా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం లేదని తెలుస్తోంది.ప్రభుత్వంలో ఇప్పటికే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా, ఇటీవల కొండా సురేఖ ఉద్వాసనతో ఆ సంఖ్య మూడుకి చేరింది. ఖాళీలను తక్షణమే భర్తీ చేస్తారని.. దసరాలోపు విస్తరణ ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ విదేశీ పర్యటనకు వెళ్లడం.. మరోవైపు అధిష్టానం సమయం తీసుకోవాలని భావిస్తుండటంతో ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ ఉండదని అర్థమైపోయింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించే వారికి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రాంతీయ సమీకరణాలు అర్థం కావడానికి కాస్త సమయం పడుతుంది.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో సామాజిక వర్గాల సమతుల్యత పాటించడం రేవంత్ సర్కార్‌కు కత్తి మీద సాములా మారింది. ఇటీవల కొండా సురేఖ నిష్క్రమణ తర్వాత, ఆ స్థానాన్ని భర్తీ చేసే క్రమంలో బీసీ వర్గాలకు చెందిన మున్నూరుకాపు, పద్మశాలి, గౌడ వర్గాలకు చెందిన ముగ్గురు మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించారు. కానీ కేబినెట్ కూర్పులో ప్రాంతీయ, కుల సమీకరణాల ఒత్తిడి అధికార పార్టీపై స్పష్టంగా కనిపిస్తోంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒకరికి కేబినెట్‌లో చోటు దక్కాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ వినిపిస్తోంది. అలాగే లంబాడాల నుంచి కచ్చితంగా ఒకరికి స్థానం దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వరంగల్ నుంచి మాధవరెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఎప్పటినుంచో కేబినెట్ సీటు కోసం ఎదురు చూస్తున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పేరు కూడా కొత్త టీమ్‌లో వినిపిస్తోంది. ఒకవేళ పీసీసీ అధ్యక్షుడికి మంత్రివర్గంలో చోటు ఇస్తే, ప్రస్తుత మంత్రులలో ఒకరికి ఆ బాధ్యతలు అప్పగించేలా వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ స్థానం లక్ష్మణ్‌కుమార్‌కు దక్కవచ్చునే చర్చ కూడా జరుగుతోంది.హడావుడిగా కేబినెట్ విస్తరణ చేపట్టడం కంటే రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు వేచి చూడాలని హైకమాండ్ యోచిస్తున్నట్టు సమాచారం. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేస్తే.. ఎన్నికల సమయంలో అసంతృప్తి రగులుతుందనే భయం కూడా పార్టీని వెంటాడుతోంది. అందుకే అలాంటి వాటికి తావివ్వకుండా చూసేందుకే ఈ తాత్సారం జరుగుతోందని స్పష్టమవుతోంది.

# అధికారమే లక్ష్యంగా కమలం పావులు



**హైదరాబాద్ :** దక్షిణాదిలో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా తెలంగాణ బీజేపీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఐదుగురు ప్రముఖులతో కూడిన ప్రత్యేక నాయకత్వ కమాండ్ స్ట్రక్చర్‌ను తెరపైకి తెచ్చింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రకటించిన ఈ సంస్థాగత మార్పులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తున్నాయి. అయిదు గురి కమాండ్ స్ట్రక్చర్‌లో రాజకీయ వ్యవహారాలు చూసేం దుకు ముగ్గురు, సంస్థాగత బాధ్యతలు నిర్వర్తించేందుకు ఇద్దరు సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. రాజకీయ వ్యవహారాల వైపు నుంచి చూస్తే.. కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే అభయ్ పాటిల్, రేఖా శర్మలు కో-ఇన్‌చార్జ్‌లుగా కొనసాగు తున్నారు. ఇక తెలంగాణ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సాల్ పైన పార్టీ అధిష్టానం మరోసారి నమ్మకం ఉంచి అదే స్థానంలో కొనసాగించింది.ఇక సంస్థాగత విభాగం బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిన బీజేపీ హైకమాండ్, మధుకర్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రాష్ట్ర ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా నియమించింది. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త అయిన మధుకర్ కు మధ్యప్రదేశ్ బీజేపీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా పనిచేసిన అనుభవం ఉంది. ఇకపై హైదరాబాద్ కేంద్రంగా తన బాధ్యతలు నిర్వర్తించ నున్నారు. అలాగే రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీగా దాశరథిని నియమించారు. ఆయన వరంగల్ కేంద్రంగా పనిచేయనున్నారు. జాతీయ జనరల్ సెక్రటరీ బి.ఎల్.సంతోష్ వర్గానికి చెందిన నేతలుగా వీరికి పార్టీలో బలమైన గుర్తింపు ఉంది.తెలంగాణలో ఇటీవలి పరిణామాలు, మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీజేపీ ఈ సరికొత్త ప్రయోగానికి తెరలేపింది. ఒకవైపు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని చూస్తున్న కాషాయ పార్టీకి, క్షేత్రస్థాయిలో అంతర్గత సమన్వయ లోపం పెద్ద సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యవహారాలు, సంస్థాగత పటిష్టతను వేర్వేరుగా విభజించి వేర్వేరు కేంద్రాల నుంచి పర్యవేక్షించాలని హైకమాండ్ భావించింది.రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న బీజేపీ, రాబోయే ఎన్నికల నాటికి కేడర్‌లో జోష్ నింపేందుకు ఈ నాయకత్వ పునర్వ్యవస్థీకరణ దోహదపడుతుందని అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న సమర్థులైన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీలో క్రమశిక్షణను మరింత కఠినతరం చేయాలని చూస్తోంది. అయితే రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ స్థాయి నుంచి నియమితులవుతున్న ఈ కమాండ్ స్ట్రక్చర్‌కు మధ్య సమన్వయం ఏ మేరకు కుదురుతుంది.. క్షేత్రస్థాయిలో ఇది పార్టీకి ఏ విధమైన ఫలితాలను ఇస్తుంది.. అనేది వేచి చూడాలి.